**Press Release**
**10.08.2025**

# Final Touches to HMRL's Multi-Level Parking Complex in Nampally

## India's First Fully Automated, Ultra-Modern Parking Project

Hyderabad Metro Rail Ltd is giving final touches to a remarkable project aimed at addressing the city's parking woes. HMRL Managing Director Mr. NVS Reddy announced that a rare, fully automated multi-level parking system—one of its kind globally—is constructed in the heart of Hyderabad at Nampally. He inspected the project today (Sunday) and stated that it will be made available to the public soon after receiving final approvals from various government departments. Following the directive of Chief Minister Mr. Revanth Reddy to implement this as a world-class project, Mr. Reddy said the complex is being made highly attractive.

Built under HMRL's supervision through a Public-Private Partnership (PPP) model by the firm 'Novum', the project uses Germany's advanced 'Palis' technology for a fully automated puzzle parking system. It is the first of its kind in India and ranks among the most advanced parking complexes globally. Constructed on 2,000 square yards of HMRL land under a 50-year concession, the project has been developed with ₹102 crore private investment by Dr. Harikishan Reddy and Mrs. Bhavana Reddy.

The complex comprises 15 floors, including 3 basements and 7 upper floors, making up 10 dedicated parking levels. In addition, 5 floors have been allocated for commercial activities to make this project commercially viable. The complex also houses two well-equipped cinema theaters and a city-viewing gallery on the 11th floor. It can accommodate 250 cars and 200 two-wheelers.

The automated puzzle parking system operates entirely via sensors with zero human intervention. It automatically categorizes vehicles—SUVs, sedans, and small cars—and parks them on designated floors. Unlike mechanical parking systems in Delhi and Mumbai, this system works without pallets, making parking smoother and more efficient. The entry and exit terminals are spacious and smart, with flat turn-tables that cater to the needs of elderly individuals, women, and differently-abled users. Vehicles can be left on the turntable at any angle, and the turntable rotates 360 degrees to position them correctly.

The user experience is designed to be seamless and innovative. Upon arrival, users receive an entry ticket with a QR code (smart card) that guides them to the terminal. Swiping the card at the terminal gate opens the gate. The user then keeps the car on the turntable, applies the handbrake, turns off the engine, and exits. Swiping the card outside initiates the parking process. The system scans the vehicle, classifies it, and parks it on it's own accordingly. To retrieve the vehicle, the user pays the fee at the counter, swipes the card at the I/O terminal, and the vehicle returns to the user from the parking platform.

Mr. NVS Reddy emphasized that this project would offer Hyderabad is a world-class parking experience. Beyond solving parking issues, it sets a new benchmark in the country in terms of technology, user experience, safety, and convenience. He is confident that this project would begin a parking revolution in Hyderabad as well as India.

**---**

**పత్రికా ప్రకటన**

**10.08.2025**

***నాంపల్లిలో తుది మెరుగులు దిద్దుకుంటున్న హెచ్ఎంఆర్ఎల్ బహుళ అంతస్థుల పార్కింగ్ కాంప్లెక్స్***

**దేశంలోనే మొట్ట మొదటి అత్యంత ఆధునిక ఆటోమేటెడ్ పార్కింగ్ ప్రాజెక్ట్**

**10 పార్కింగ్ అంతస్తులు, ఆకర్షణీయమైన సినిమా థియేటర్ లు**

**పనుల ప్రగతిని పరిశీలించిన హెచ్ఎంఆర్ఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి**

హైదరాబాద్ లో పార్కింగ్ కష్టాలను తీర్చే దిశగా ఒక అద్భుతమైన ప్రాజెక్టుకు తుది మెరుగులు దిద్దుతోంది హైదరాబాద్ మెట్రో రైల్. ప్రపంచంలోనే అరుదుగా ఉండే పూర్తిస్థాయి ఆటోమేటెడ్ బహుళ అంతస్తుల పార్కింగ్ వ్యవస్థను హైదరాబాద్ నడిబొడ్డున నాంపల్లి లో నిర్మించామని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. నాంపల్లి లో జరుగుతున్న ఈ ప్రాజెక్టును ఆయన ఈరోజు (ఆదివారం) పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల నుండి తుది అనుమతులు లభించిన వెంటనే త్వరలోనే ఇది ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును ప్రపంచ శ్రేణి ప్రాజెక్టు గా అమలులోకి తేవాలని చేసిన ఆదేశాల మేరకు, ఈ ప్రాజెక్టును అత్యంత ఆకర్షణీయంగా రూపొందిస్తున్నామని ఎండీ తెలిపారు.

హెచ్ఎంఆర్ఎల్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును పీపీపీ విధానంలో 'నోవమ్' సంస్థ చేత నిర్మింపచేసినట్టు ఆయన తెలిపారు. ఇది జర్మనీకి చెందిన అత్యాధునిక 'పాలిస్' సాంకేతికతతో పూర్తి ఆటోమేటెడ్ పజిల్ పార్కింగ్ సిస్టమ్ గా నిర్మించబడిందని ఆయన చెప్పారు. నాంపల్లి మల్టీ లెవెల్ పార్కింగ్ ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అత్యంత ఆధునికమైన పార్కింగ్ కాంప్లెక్సులలో ఒకటని, భారతదేశంలో ఇదే మొట్టమొదటిదని ఎండీ వెల్లడించారు. హెచ్ఎంఆర్ఎల్ రెండువేల చదరపు గజాల స్థలాన్ని 50 సంవత్సరాల కన్సెషన్ కు ఇవ్వగా, ప్రాజెక్టు డెవలపర్లు డాక్టర్ హరికిషన్ రెడ్డి, శ్రీమతి భావనా రెడ్డి వారి సొంత పెట్టుబడి 102 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును నిర్మించారని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

మొత్తం 15 అంతస్తులు కలిగిన ఈ పార్కింగ్ ప్రాంగణంలో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 పార్కింగ్ అంతస్తులు ఉంటాయని, వీటితో పాటు 5 వాణిజ్య పరమైన కార్యకలాపాల కోసం కేటాయించినట్టు ఆయన తెలిపారు. చక్కటి వసతులున్న రెండు సినీథియేటర్లు కూడా ఈ కాంప్లెక్స్ లో ఉన్నాయని, 11వ అంతస్తులో నగర వీక్షణకు ఒక గ్యాలరీ ఉంటుందని ఆయన చెప్పారు. ఈ మల్టీ పార్కింగ్ అంతస్తులలో మొత్తం 250 కార్లు, 200 ద్విచక్ర వాహనాల పార్కింగ్ చేయవచ్చని చెప్పారు. పూర్తిస్థాయిలో సెన్సార్ల సహాయంతో మానవ ప్రమేయం లేకుండా జరిగే ఈ ఆటోమేటెడ్ పజిల్ పార్కింగ్ విధానం చాలా ఆసక్తికరంగా ఉంటుందని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఇది SUVలు, సెడాన్‌లు, చిన్న కార్లను వాటి పరిమాణం ఆధారంగా స్వయంచాలకంగా వేరు చేసి, వాటివాటికి కేటాయించిన అంతస్తుల్లో పార్క్ చేస్తుందని ఆయన చెప్పారు.

ఢిల్లీ, ముంబై నగరాలలో ఉన్న కొద్దిపాటి మెకానికల్ పార్కింగ్ కాంప్లెక్సుల వలే కాక, ఇక్కడ ప్యాలెట్ లేకుండా ఉండటం వల్ల పార్కింగ్ అత్యంత సౌలభ్యంగా ఉంటుందన్నారు. వాహనాలు లోపలికి, బయటకు వచ్చే టెర్మినళ్లు విశాలంగా ఉండి, స్మార్ట్ గా పని చేస్తాయని తెలిపారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులకు అనుకూలంగా ఉండేలా ఫ్లాట్ టెర్మినల్స్ ఉంటాయని, వాహనాలను ఎటువంటి కోణంలో విడిచి పెట్టి వెళ్లినా, 360 డిగ్రీలు తిరిగగలిగే ప్యాలిస్ టేబుల్ స్వయంగా దానిని సరైన విధానంలో పెట్టి పార్కింగ్ చేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ పార్కింగ్ ప్రక్రియ వినియోగదారుడికి ఒక వినూత్నమైన అనుభవాన్ని ఇస్తుందన్నారు. ప్రవేశద్వారంలో QR కోడ్ ఉన్న టికెట్ (స్మార్ట్ కార్డ్) సూచనలతో ఇన్/అవుట్ టెర్మినల్‌కు చేరుకున్నవెంటనే, కార్డును స్వైప్ చేస్తే టెర్మినల్ గేట్ తెరుచుకుంటుంది. డ్రైవర్ టర్న్‌టేబుల్ మీద కారును నిలిపివేసి హ్యాండ్ బ్రేక్స్ వేసి, ఇంజిన్ ఆఫ్ చేసి, బయటకు వస్తే సరిపోతుంది. టెర్మినల్ బయట కార్డును స్వైప్ చేయగానే పార్కింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. సిస్టమ్ తనంతటా తానే కారును స్కాన్ చేసి, SUV/Sedan గా వర్గీకరించి, తగిన అంతస్తులో పార్క్ చేస్తుంది.

వినియోగదారుడు ఫీజు చెల్లించే కౌంటర్ లో రుసుము ఇచ్చిన తర్వాత, సూచించిన ఐ/ఓ టెర్మినల్ వద్దకు వెళ్లి కార్డును స్వైప్ చేయగానే, పార్కింగ్ ప్లాట్ ఫామ్ నుండి వాహనం వినియోగదారుని వద్దకు చేరుకుంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని ఆయన వెల్లడించారు.

ఈ ప్రాజెక్ట్ పార్కింగ్ సమస్యలకు ఒక చక్కటి  పరిష్కారం అందించడమే కాకుండా, సాంకేతికత, వినియోగదారుల అనుభవం, భద్రత, మరియు సౌలభ్యం పరంగా దేశంలో ఒక కొత్త ప్రమాణాన్ని స్థాపించబోతోందని ఆయన చెప్పారు.


<<>>




PALIS








NOVUM
NOVUM
ROONGTA
CINEMAS


GATE
3


ROONGTA
CINEMAS


LEADSPACE 739600111